# మైసిగండి గ్రామంలో ఘనంగా తీజ్ మహోత్సవ వేడుకలు

**లంబాడీ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టిన మొలకల పండుగ**

**ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)



కడ్తాల్ మండలం మైసిగండి గ్రామపంచాయతీ పరిధిలో లంబాడీ సోదర సోదరీమణులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించిన తీజ్ మహోత్సవం (మొలకల పండుగ) వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని లంబాడీ సోదర సోదరీమణులతో కలిసి సంప్రదాయ పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. తీజ్ మహోత్సవం సందర్భంగా మైసిగండి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. లంబాడీ సమాజానికి ఎంతో ప్రత్యేకమైన ఈ పండుగను సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తూ తమ సంస్కృతి, ఆచార వ్యవహారాలను చాటిచెప్పారు. ఈ సందర్భంగా లంబాడీ సోదర సోదరీమణులు తీజ్ పండుగ విశిష్టత, పండుగ నిర్వహించే విధానం, ఆచారాలు, సంప్రదాయాలు, పండుగ వెనుక ఉన్న సాంస్కృతిక ప్రాధాన్యత గురించి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి వివరించారు. లంబాడీ సమాజం ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానం, ఆచార వ్యవహారాల గురించి ఎమ్మెల్యే ఎంతో ఆసక్తిగా తెలుసుకున్నారు. లంబాడీ సోదర సోదరీమణులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ వారి సమస్యలను, వారి సాంప్రదాయాల విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. ప్రజలతో మమేకమై వారి ఆనందంలో భాగస్వామ్యం కావడం ద్వారా ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి ప్రత్యేకంగా ఆకట్టుకున్నారు. అనంతరం మండల ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, లంబాడీ సోదర సోదరీమణులతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సంప్రదాయ వేడుకల్లో పాల్గొన్నారు. లంబాడీ సమాజం ఆరాధ్య దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరికీ శుభం, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం అనేక సంస్కృతులు, సంప్రదాయాలకు నిలయమని అన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో లంబాడీ సమాజం ఎంతో కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. లంబాడీ సమాజానికి ప్రత్యేకమైన ఆచారాలు, సంప్రదాయాలు, పండుగలు తెలంగాణ సాంస్కృతిక వైవిధ్యానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయని తెలిపారు. తీజ్ మహోత్సవం వంటి పండుగలు కేవలం ఆచార వ్యవహారాలకు మాత్రమే పరిమితం కాకుండా, సమాజంలోని ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకువచ్చి ఐక్యత, ఆత్మీయత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని ఎమ్మెల్యే అన్నారు. తమ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ వాటిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సూచించారు. లంబాడీ సోదర సోదరీమణులు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న తీజ్ మహోత్సవంలో పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. లంబాడీ సమాజంలోని ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆరోగ్యం, శ్రేయస్సు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. తీజ్ మహోత్సవం సందర్భంగా లంబాడీ సోదర సోదరీ మణులందరికీ ఎమ్మెల్యే హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుతూ, లంబాడీ సమాజం యొక్క ప్రత్యేకమైన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలు భావితరాలకు అందేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, పిసిసి అధికార ప్రతినిధి బాలాజీ సింగ్, పీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, కడ్తల్ సర్పంచ్ బిక్షపతి, సురేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, జిల్లా నాయకులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ మండల ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, లంబాడీ సంఘం నాయకులు, సోదర సోదరీమణులు, గ్రామస్థులు తదితరులు పాల్గొని తీజ్ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

## మంథనిలో ఘనంగా వన మహోత్సవ కార్యక్రమం



అగ్నిధార న్యూస్ మంథని :

మంథని కాలేజ్ గ్రౌండ్ లో మంథని మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్ వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ బి. స్వామి, మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలక వర్గ సభ్యులు కుర్ర లింగయ్య, నూకల కమల్, మాచిడి రాజు గౌడ్, పోతరబోయిన శ్రీలత, వేముల లక్ష్మి,ఎల్లంకి వంశీధర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మొక్క నాటుదాం -- పర్యావరణాన్ని కాపాడుదాం అనే సందేశంతో వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## పత్రిక వార్షికోత్సవ వేడుకల్లో ఫైనాన్స్ కమిషన్ సభ్యులు

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో పత్రిక 15వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, పాత్రికేయులు పత్రిక ప్రతినిధులు హాజరయ్యారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు ఆసిఫ్ అలీ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలవడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. సమాజ అభివృద్ధి కోసం నిష్పక్షపాతంగా వార్తలను ప్రజలకు చేరవేయడం అభినందనీయమని పేర్కొన్నారు. 15 సంవత్సరాలుగా ప్రజా సమస్యలు, సామాజిక అంశాలు, రాజకీయ పరిణామాలు మరియు స్థానిక సమస్యలను ప్రజల ముందుకు తీసుకురావడంలో తనదైన పాత్ర పోషిస్తోందని పలువురు వక్తలు కొనియాడారు. భవిష్యత్తులో కూడా ప్రజల గొంతుకగా మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో, తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్ పిప్పళ్ళ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ నిఖిల్ రెడ్డి

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

ఊర్కొండ మండల కేంద్రానికి చెందిన కంఠం నరసింహ అనారోగ్యంతో మరణించడం జరిగింది ఆయన కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. మృతుడి కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మానవతా దృక్పథంతో కుటుంబానికి అండగా నిలిచారు. మృతుడి కుటుంబానికి తన వంతు సహాయంగా 5,000 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ నాయకుల ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, కష్టకాలంలో వారికి అండగా ఉంటామని నాయకులు తెలిపారు. ప్రజా సేవతో పాటు ఆపదలో ఉన్న కుటుంబాలకు తన వంతు సహాయం అందించడం అభినందనీయమని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. నిఖిల్ రెడ్డి అందించిన ఆర్థిక సహాయం మృతుడి కుటుంబానికి కొంతమేరకు ఊరటనిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ,పట్టణ అధ్యక్షుడు అరిఫ్, మండల ఉపసర్పంచుల సంఘం అధ్యక్షుడు పోలె రాజు, వార్డు సభ్యులు అంజయ్య, అభివర్మ, కాంగ్రెస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు గుంజ ఆదినారాయణ, మాజీ అధ్యక్షుడు కంఠం విజయుడు, నాయకులు కావలి వెంకటేష్, పోలె చందు, దార రాజు, కంఠం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం



అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి)

వెల్దండ మండలంలోని రాచూర్ గ్రామానికి చెందిన మాడుగుల జయరామ్ ఇంటి నిర్మాణానికి ఫుడ్ కమిషన్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక విరాళం అందజేయడం జరిగింది. ఆర్థిక ఇబ్బందులతో ఇంటి నిర్మాణాన్ని కొనసాగించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న జయరామ్‌కు తన వంతు సహాయంగా 10 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, నిరుపేద కుటుంబాలకు తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. అవసరంలో ఉన్న వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన సమయంలో తనకు చేతనైన సహాయం అందిస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించిన గోలి శ్రీనివాస్ రెడ్డికి మాడుగుల జయరామ్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల సమయంలో అందించిన ఈ సహాయం తమకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ జిల్ల నాయకులు మాజీ ఎంపీటీసీ నాగులు నాయక్, మాజీ సర్పంచ్ పవన్ కుమార్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సూరమల్ల సుభాష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## జగదేవ్‌పూర్ మండల కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గా డి.వాజిద భేగం ఆయూబ్

అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా

జగదేవపూర్ మండల కాంగ్రెస్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ గా ఎండీ వాజీద బేగం అయూబ్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ డీసీసీ అధ్యక్షులు తుంకుంట అంక్ష రెడ్డి గజ్వేల్ మాజీ శాసనసభ్యులు తుంకుంట నర్సారెడ్డి నాకు సహకరించిన పెద్దలు గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి మాజీ మండల ప్రెసిడెంట్ కేసిరెడ్డి రవీందర్, నూతన మండల అధ్యక్షులు కొంపల్లి కర్ణాకర్ నాయకులకు, తోటి కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు నాపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను క్రమశిక్షణతో నిర్వర్తిస్తూ, జగదేవ్‌పూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రజా సమస్యల పరిష్కారానికి నా శాయశక్తులా కృషి చేస్తానని తెలియజేస్తున్నానని తెలిపారు.

## మతసామరస్యానికి ప్రతీకగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు



**రక్తదానంతో మానవత్వం చాటిన ముస్లిం సోదరులు**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి పట్టణంలో మిలాద్ ఉన్ నబీ పండుగ వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్త జయంతిని పురస్కరించుకుని మంగళవారం రాత్రి పట్టణంలోని ప్రధాన మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేసి, ప్రవక్త బోధించిన శాంతి, సోదరభావం, మానవత్వం వంటి విలువలను స్మరించుకున్నారు. అనంతరం బుధవారం అల్విజాన్ మసీదు కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు ఠాకూర్ బాలాజీసింగ్, కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ భృంగి ఆనంద్ కుమార్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్ ముఖ్య అతిథులుగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా యువతతో పాటు పెద్దలు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. మొత్తం 45 మంది ఆరోగ్యవంతమైన దాతలు రక్తదానం చేసి మానవత్వాన్ని చాటారు. పండుగ వేడుకలను కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితం చేయకుండా రక్తదానం వంటి సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ, మిలాద్ ఉన్ నబీ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరం సేవాభావానికి, మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిందన్నారు. హిందూ, ముస్లిం సోదరులు కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం కల్వకుర్తి పట్టణంలోని ఐక్యత, సోదరభావానికి నిదర్శనమని అన్నారు. రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేసే అవకాశం కలుగుతుందని, ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రక్తదాన శిబిరంలో సేకరించిన రక్తాన్ని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బ్లడ్ బ్యాంకుకు అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. సమాజానికి ఉపయోగపడే విధంగా ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపాలిటీ కౌన్సిలర్ నాజియా మక్బూల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సయ్యద్ మసూద్, రమాకాంత్ రెడ్డి, నాయకులు సోఫీ, ఇంతియాజ్ ఖాన్, తయ్యుబ్ అలీ, ఆరీఫ్, సాజిద్, దున్న సురేష్, నవీన్‌తో పాటు మసీదు కమిటీ అధ్యక్షులు, ఇమామ్‌లు, మౌలానాలు, స్థానిక ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, యువకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మైసి గండి గ్రామంలో ఘనంగా తీజ్ పండుగ వేడుకలు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

మైసిగండి గ్రామంలో తీజ్ పండుగ మరియు పాలు శుభకార్యాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి పార్టీ సీనియర్ నాయకులతో కలిసి హాజరై ప్రత్యేకంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన గోలి శ్రీనివాస్ రెడ్డి పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు ప్రతీకలని అన్నారు. పండుగల ద్వారా ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. గ్రామంలో నిర్వహించిన తీజ్ పండుగ, పాలు శుభకార్యాల్లో మహిళలు, యువత, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేశారు. సంప్రదాయ పద్ధతుల్లో నిర్వహించిన కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో, బిఆర్ఎస్ పార్టీ జిల్ల నాయకులు నాగులు నాయక్,పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువతతో పాటు గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న క్రాంతి యువజన సంఘం సభ్యులు



**నగదు తో పాటు 50 కె జి ల బియ్యం అందజేత**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి మండలం లోని మార్చాల గ్రామంలో క్రాంతి యువజన సంఘం సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారు. గ్రామంలోని 1వ వార్డుకు చెందిన చెల్లంపల్లి కృష్ణయ్య గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడంతో విషయం తెలుసుకున్న క్రాంతి యువజన సంఘం సభ్యులు కుటుంబ సభ్యులను పరామర్శించి తమ వంతు సహాయాన్ని అందించారు. కృష్ణయ్య మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేసిన యువజన సంఘం సభ్యులు సంయుక్తంగా 5,000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ సహాయాన్ని అందించినట్లు తెలిపారు. అదేవిధంగా మాజీ ఎంపీటీసీ కడల సంతోష మల్లేష్ 50 కిలోల బియ్యాన్ని అందజేసి బాధిత కుటుంబానికి తనవంతు సహకారం అందించారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని వారు పేర్కొన్నారు. కృష్ణయ్య కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. గ్రామంలో ఎవరైనా ఆపదలో ఉన్నప్పుడు తమ వంతు సహాయం అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని క్రాంతి యువజన సంఘం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నిజాముద్దీన్, మాజీ ఎంపీటీసీ కడల సంతోష మల్లేష్, క్రాంతి యువజన సంఘం సభ్యులు సహదేవ్, లింగం గౌడ్, గోరేటి మల్లేష్, గుండమోని లక్ష్మయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీసీల రిజర్వేషన్ పితామహుడు బీపీ మండల్



అగ్నిధార న్యూస్,( రామగుండం) :

బీసీలకు రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేసిన మహనీయుడు బిందేశ్వరి ప్రసాద్ (బీపీ) మండల్ అని ఏలేశ్వరం వెంకటేశ్వర్లు, పుట్ట రాజన్న కొనియాడారు. బీపీ మండల్ జయంతి సందర్భంగా మంగళవారం గోదావరిఖనిలోని స్నేహ సాహితీ గ్రంథాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని మండల్ కమిషన్ సిఫార్సులు చేసిందన్నారు. బీసీల జనాభా ప్రాతిపదికన విద్య, ఉద్యోగాలు, చట్టసభల్లో రిజర్వేషన్లు సాధించాల్సిన అవసరం ఉందన్నారు. బీసీలంతా బీపీ మండల్ సేవలను స్మరించుకోవాలని కోరారు.

## శీను బాబు సమక్షంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి జన్మదిన వేడుకలు.

**కమాన్ పూర్** కమాన్ పూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్ జన్మదిన వేడుకలు పిసిసి ప్రధాన కార్యదర్శి శీను బాబు సమక్షంలో బుధవారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని శ్రీ ఆదివారా స్వామి ప్రాంగణంలో సయ్యద్ ఇక్బాల్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శీను బాబు సమక్షంలో కేక్ కట్ చేసి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్ సయ్యద్ అన్వర్, సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, అంబిలి శ్రీనివాస్, రెబల్ రాజ్ కుమార్, కిషన్ రెడ్డి, ఉప సర్పంచ్ సోహెల్, జెమినీ గౌడ్, మల్యాల మహేష్ గౌడ్, లల్లు తదితరులు

